
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 370 | హైదరాబాద్ | మంగళవారం | 24 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-



# అమృత్‌లో అవినీతిపై సివిసి విచారణ అవసరం

**● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. అమృత్‌లో జరిగిన అవినీతి బయటకు రావాలంటే సీవీసీ విచారణను కోరాలని డిమాండ్ చేశారు. దేశంలోని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చే ఒక సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్

వివరాలు 2లో

# వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు

**● పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు నిర్ణయం**
**● ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం ఆదేశాలు**


**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



# లడ్డూ ప్రసాదాలపై అనుమానాలు వద్దు: టీటీడీ

**తెలంగాణ వీణ/అమరావతి,సెప్టెంబర్ 24:** ఇక నుంచి లడ్డూ ప్రసాదాలపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని టీటీడీ తెలిపింది. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, సంప్రోక్షణతో పోయాయని చెప్పింది.మార్చిన నెయ్యితోనే లడ్డూలు చేస్తున్నామని వెల్లడించింది. ప్రసాదాల తయారీ కేంద్రాలతో పాటు ఆలయంలోని అన్ని విభాగాల్లో సంప్రోక్షణ చేస్తున్నామని స్పష్టం చేసింది.

# పాఠశాలల్లో సెక్స్ ఎడ్యుకేషన్ ఉండాలి: సుప్రీం కోర్టు




**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** పిల్లలకు లైంగిక విద్య అత్యంత ఆవశ్యకమని సుప్రీం కోర్టు తాజాగా అభిప్రాయపడింది. పాఠశాలల్లో సెక్స్ ఎడ్యుకేషన్ ఉండాలని పేర్కొంది.'లైంగిక విద్య పాశ్చాత్యుల విధానమని, మన వద్ద ప్రారంభిస్తే పిల్లలు చెడిపోతారని ఓ దుష్ప్రచారం ఉంది. ఓ అధ్యయనం ప్రకారం.. సమగ్ర సెక్స్ ఎడ్యుకేషన్ వారిలో అవగాహనను పెంచుతుంది. తద్వారా వారు పోర్న్, లైంగిక నేరాలకు అలవాటు పడకుండా ఆపే అవకాశం ఉంటుంది' అని తెలిపింది.

# కుల గణన పేరు చెప్పడానికే మోడీ భయపడుతున్నారు: రాహుల్ గాంధీ



**తెలంగాణ వీణ/ఢిల్లీ, సెప్టెంబర్ 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుం టామన్నారు. 'కుల గణన' పేరు చెప్పడానికే ప్రధాని మోడీ భయపడుతున్నారని అన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఆయనకు ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. "బహుజన వ్యతిరేక బీజేపీ ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా – రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వమని అన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము" అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# గాంధీ ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత

**బిఆర్ఎస్ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు**
**ఆస్పత్రిలో వసతుల పరిశీలనకు వెళ్లిన టీమ్**
**పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి నిపుణు లైన డాక్టర్లతో త్రిసభ్య కమిటీ వేశామన్నారు. గాంధీ దవాఖానకు కమిటీని వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటు న్నారని ప్రశ్నించారు. వాస్తవాలను ప్రభుత్వం ఎందుకు దాస్తున్నదని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రయత్నించినా వాస్తవాలను దాచలేర న్నారు. వాస్తవ పరిస్థితిని బయటకు తీసుకొచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. గాంధీ సహా రాష్ట్రంలోని దవాఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు నియమించిన బీఆర్ ఎస్ నిజ నిర్ధారణ కమిటీకి కాంగ్రెస్ సర్కార్ అడ్డం కులు సృష్టిస్తున్నది. ప్రభుత్వ హాస్పిటళ్లలో పరిస్థితులను అధ్యయనం చేయకుండా నిర్బంధాలకు పాల్పడు తున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ నేటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించనుంది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు గాంధీ దవాఖానను సందర్శించాల్సి ఉన్నది. దీంతో రాజయ్య సహా కమిటీ సభ్యులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వారి ఇండ్ల వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు గాంధీ దవాఖాన వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. హాస్పిటల్‌లోకి వెళ్తున్న ప్రతిఒక్కరిని తనిఖీచేస్తున్నారు.

# దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి




# హైదరాబాద్లో భారీ వర్షం..

**- వాహనదారుల తీవ్ర ఇబ్బందులు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** హైదారాబాద్ మహా నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, దిల్సుఖ్నగర్, చంపాపేట్, సైదాబాద్, సరూర్నగర్, కోఠి, చాంద్రయణగుట్ట, మాదాపూర్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లోవర్షంకురిసింది.రహదారులపైనీరునిలిచిపోవడంతోవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.






# సునీత ఇంటిపై దాడి హేయం: ఖండించిన మాజీ మంత్రి సబిత

# రేషన్ కార్డులు ఉన్న వారికి తీపి కబురు చెప్పిన ప్రభుత్వం

**తెలంగాణ వీణ/హైదరాబాద్, 23:** రేషన్ కార్డు ఉన్న వారు రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా సరకులు తీసుకోవచ్చని సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకొస్తున్నామని, ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డులు అందిస్తామన్నారు. ఇన్చార్జి మంత్రులు వారంలో రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సీఎం సూచించారు. కాగా, వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసందే.

# ఫీజు ఇవ్వలేదని కుట్లు తొలగించిన ప్రైవేట్ దవాఖాన సిబ్బంది



**తెలంగాణవీణ/హైదరాబాద్,23:** ఫీజు ఇవ్వలేదని కుట్లు తొలగించిన ప్రైవేట్ దవాఖాన సిబ్బంది దాక్షిక ఘటన సోమవారం వెలుగులోకివచ్చింది. ఆసుపత్రులనేవి ప్రజల ప్రాణాలు రక్షించేలాగా ఉండాలా బ్రతికున్న ప్రజల ప్రాణాల రక్తాన్ని పీల్చుకు తాగే జలగల్లా తయారయ్యారనడానికి ఈ సంఘటన చూస్తే అర్థమవుతుందని ప్రజలు భావిస్తున్నారు.బైక్ అదుపుతప్పి కింద పడిన శ్రీను అనే యువకుడు కామారెడ్డి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాడు. డాక్టర్ ఫీజు రూ.300 చెల్లించి చూపించుకున్నాడు. గాయాలకు దవాఖాన సిబ్బంది కుట్లు వేసి డబ్బులు అడిగారు. డబ్బులు లేకపోవడంతో క్రెడిట్ కార్డు ద్వారా కడతానని చెప్పగా దవాఖాన సిబ్బంది నిరాకరించారు. అంతటితో ఆగకుండా యువకుడితోపాటు వెంట ఉన్న స్నేహితులపై దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరికి యువకుడికి వేసిన కుట్లను విప్పేసి పంపించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందజేసిన మహేష్ బాబు దంపతులు



**తెలంగాణ వీణ/హైదరాబాద్, 24:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షలు విరాళం అందజేసిన సినీ నటుడు మహేష్ బాబు దంపతులు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి చెక్ ను మహేష్ బాబు దంపతులు అందజేసారు. ఏయంబి తరపున మరో రూ.10లక్షలు విరాళం మహేష్ బాబు అందజేయడం జరిగింది

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రభాకరరావుపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని ఇంటర్ పోల్‌కు సీబీఐ లేఖ రాసింది. హైదరాబాద్ పోలీసుల విజ్ఞప్తికి సీబీఐ అనుమతి ఇచ్చింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకరరావు, శ్రావణ్ రావులకు త్వరలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయనుంది.ప్రధాన నిందితులుగా భావిస్తున్న ప్రభాకరరావు, శ్రావణ్‌రావులు అమెరికాలో ఉన్నట్లు గుర్తించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకరరావు, మీడియా ప్రతినిధి శ్రావణ్ రావులకు ఇంటర్ పోల్ నోటీసులు జారీ కానున్నాయి. ఈ విషయంపై హైదరాబాద్ పోలీసులు గత కొద్ది రోజులుగా సీబీఐ అధికారులకు కేసు దర్యాప్తు మొత్తం వివరించారు. అయితే ప్రభాకరరావు, శ్రావణ్ రావులు విచారణకు హాజరైతేనే కేసు పురోగతి ఉంటుందని అన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేసేందుకే ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసి పెద్ద మొత్తంలో లబ్ది పొందారు. ఈ కేసులో చాలా దర్యాప్తు చేయాల్సి ఉందని సీబీఐ అధికారులకు పూర్తి నివేదికలు అందించారు. ఈ నిదేదిక లు తీసుకున్న సీబీఐ అధికారులు అమెరికాలో ఉన్న ప్రభాకరరావు, శ్రావణ్ రావులను ఇంటర్ పోల్ అధికారులు సహాయం కోరారు.

# కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ కమిటీ సభ్యురాలిగా పురందేశ్వరి

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్లు, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అమృత్‌లో అవినీతిపై సివిసి విచారణ అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని విమర్శలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేయడం దొందుదొందే అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువురూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు. అమృత్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంలో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే తక్షణమే సీవీసీకి లేఖ రాయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్టు భావించాల్సి వస్తుందని అన్నారు. సీవీసీ లేఖ రాస్తే దీనిపై విచారణ జరిపేందుకు సీవీసీని ఒప్పించేలా నేనే వ్యక్తిగతంగా చొరవ చూపుతానని తెలిపారు.

# పార్టీ ఫిరాయింపులు రాజ్యాంగ విరుద్ధం

## - హైకోర్టులో కెఎ పాల్ పిటిషన్..ఎమ్మెల్యేలకు నోటీసులు



**తెలంగాణ వీణ/హైదరాబాద్, 23:** పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఏలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ 'ప్రజాశాంతి పార్టీ' అధ్యక్షుడు కెఏ.పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు, పది మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలకు నోటీసులు జారీ చేసింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారడం రాజ్యాంగ విరుద్ధం అని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కెఏ.పాల్ తన పిటిషన్ లో కోరారు. ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బిఆర్ఎస్ టికెట్ పై గెలుపొంది, ఆరునెలలు గడవక ముందే మరో పార్టీలోకి జంప్ చేశారని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. రాజీనామా చేయకుండ వేరే పార్టీలో చేరడం తప్పని, అది చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాగలదని వాదించారు. కెఏ. పాల్ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 10 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏ లకు నోటీసులు జారీ చేసింది. ఇదివరలో స్పీకర్ కూడా తాకీదులు కూడా జారీ చేసింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోకుంటే సుమోటోగా కేసును విచారిస్తామని అసెంబ్లీ స్పీకర్ కు స్పష్టం చేసింది. ఇప్పుడు కెఏ.పాల్ పిటిషన్ పై స్పందించిన హైకోర్టు ఫిరాయింపు ఎంఎల్ఏలను మరింత ఇరకాటంలో పడేసింది.

# దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి

## - అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి

## - బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, 23:**చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్ గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట వరకు కూల్చివేతలు కొనసాగాయి. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు.



# సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**తెలంగాణ వీణ/హైదరాబాద్, 23:** సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో 60.39 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, 146.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. 40 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలకు గోదాములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని మిల్లర్లను హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన ఈ సమీక్షలో.. 2024-25 వానా కాలం మార్కెటింగ్ సీజన్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజా కొనుగోలు చేస్తుందన్నారు. అందుకు 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

# పదేళ్ల పాలనలో వైద్యవ్యవస్థ సర్వనాశనం

## - కెటిఆర్ విమర్శలపై మంత్రి దామోదర్ ఎదురుదాడి



**తెలంగాణవీణ/హైదరాబాద్,23:** గత పదేళ్లలో నిర్వీర్యమైన వైద్య వ్యవస్థను తాము గాడిలో పెడుతున్నామని మంత్రి దామోదర రాజనరసింహ వెల్లడించారు.కమిటీల పేరుతో భారాస కాలయాపన చేసిందే తప్ప... శాశ్వత పరిష్కారం చూపించలేదని విమర్శించారు. భారాస నిర్లక్ష్యం కారణంగా వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాతాశిశు మరణాలపై మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలను మంత్రి దామోదర రాజనరసింహ ఖండించారు. ఎక్స్‌లోనే కేటీఆర్‌కు సమాధానం ఇచ్చారు. 2017లో కోఠి ప్రసూతి ఆస్పత్రిలో మూడు రోజుల్లో ఆరుగురు బాలింతలు మృతి చెందారని గుర్తు చేశారు. అదే ఏడాది నిలోఫర్‌లో ఐదు రోజుల్లో ఐదుగురు బాలింతలు మరణించారని పేర్కొన్నారు. 2022లో కుటుంబ నియంత్రణ కోసం చేసిన డీపీఎల్ క్యాంపుల్లో నలుగురు మహిళలు మృతి చెందిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. డీపీఎల్ క్యాంపులో జరిగిన ఘటన కారణంగా మరణించిన వారి పిల్లలు అనాథలయ్యారని.. అప్పట్లో ఆ పిల్లలకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్య, ఉద్యోగం, ఇల్లు హామీలు అటకెక్కాయని మండిపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గినట్లు చెప్పారు.

# సునీత ఇంటిపై దాడి హేయం: ఖండించిన మాజీమంత్రి సబిత



**తెలంగాణ వీణ/హైదరాబాద్, 23:** సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డీజీపీ జితేందర్‌ను సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంపై ఆదివారం రాత్రి కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మణిదీపక్ ఫిర్యాదుతో కాంగ్రెస్ కార్యకర్తలు రమేశ్, నరసింహ, భాస్కర్, సుధాకర్‌పై కేసు నమోదైనట్లు వివరించారు.

# కాంగ్రెస్ వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి: హరీష్ రావు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, 23:** కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. 'ఖమ్మం జిల్లా రైతులు ఏం పాపం చేశారు?సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యిందని మంత్రులు చెప్పారు. మరి వైరా దిగువన ఉన్న రైతులకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదు? రుణమాఫీ చేస్తానని భద్రాద్రి రామయ్యపై ఒట్టేసి మాట తప్పారు. వరద బాధితులకు ఇప్పటివరకు పూర్తి పరిహారం ఇవ్వలేదు' అని ప్రెస్మీట్లో మండిపడ్డారు.

# రాముడి చాటు భరతుడిలా బాధ్యతలు చేపట్టాను: సీఎం అతిశీ

**తెలంగాణ వీణ/ఢిల్లీ, 23:** రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సీఎం అతిశీ పేర్కొన్నారు.అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ.. సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ పై తనకున్న భక్తిని చాటుకున్నారు. గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు.ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్ కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనా బాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరించారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి ఇక్కడికి (సీఎంవోకు) వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# యూట్యూబ్స్‌కు బ్రాడ్ కాస్టింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### - మీడియా అకాడమీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:సెప్టెంబర్ 23:** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హొటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు, యూట్యూబ్ ఛానల్స్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుప ర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు




చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్చలు జరపడానికి మరిన్ని సమావేశాలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చునే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్క్రైబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణనలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయ ణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరాహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానల్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

---

## స్వర్గీయ తుమ్మేటి సమ్మిరెడ్డి దశదిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు...





**తెలంగాణ వీణ/కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 23:** జమ్మికుంట పట్టణం MPR గార్డెన్స్‌లో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారితో పాటు కరీంనగర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఇల్లెందులో నియోజకవర్గం స్థాయి సమావేశం

- **పాల్గొన్న మంత్రి పొంగులేటి, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్**
- **వరదల వల్ల నష్టపైన, పలు అంశాలపై రెండు జిల్లాల కలెక్టర్లకు సూచనలు**

**తెలంగాణ వీణ/గార్ల/బయ్యారం,సెప్టెంబర్ 23:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని ఎస్.ఎస్.గార్డెన్ ఫంక్షన్ హాలులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్,భద్రాచలం ఐ.టి.డి.ఎ (పి.ఓ) బి.రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్.పి.బి.రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాలోని వివిధ శాఖలలో శాంక్షన్ అయి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా లోని రెండు(గార్ల, బయ్యారం) మండలాలలో ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు , సిసి రోడ్లు మరమ్మతులు పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాంక్షన్ అయి ఉంటే పనులను త్వరగా పూర్తి చేయాలని ఏమైనా శాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి పనులు చేపట్టాలన్నారు. ఫారెస్ట్ రోడ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి పనులు త్వరగా చేపట్టాలన్నారు.బయ్యారం,గార్ల మండలాలకు సంబంధించిన పనుల యొక్క ఎస్టిమేషన్ త్వరగా పంపించి పనుల




ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరా ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలని అన్నారు., పాఠశాలల్లో విద్యార్థుల కు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు కు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖచ్చితంగా ప్రతి డాక్టర్ హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేయాలని గ్రామాలలో విలేజ్ సెక్రటరీ అందుబాటులో ఉండాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ అవసరాల కోసం అవసరమైన నిధులు మంజూరు కోసం నివేదికలు సమర్పించాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలో అవసరానికి సరిపడ డయాలసిస్ యూనిట్లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన వివరాలు సమర్పించాలని తెలిపారు.ఈ రెండు మండలాలకు సంబంధించి ఒక డయాలసిస్ యూనిట్ శాంక్షన్ చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వం వైద్యం,విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగునంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా పని చేయాలన్నారు.అన్ని మునిసిపాలిటీ లలో సిబ్బంది హాజరును ప్రత్యేక దృష్టి పెట్టి ఫేస్ రికగ్నిషన్ అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారివైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదల కుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల ఆర్థిక చేయుతకు మహిళా శక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటునందించాలన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయకత్వం లోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు,బడుగు,బలహీన దళిత,గిరిజన,మైనారిటీలతో పాటు, ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా నిలవాలని ఈ ప్రభుత్వ ఆలోచనలకు తగినట్లుగా అధికారులు ప్రజల సంక్షేమం గురించి అధికారులు దృష్టి పెట్టాలని,ఎటు వంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా కష్టపడి పని చేయాలని, సామాన్యులను ఎట్టి అంశంలోనైనా ఇబ్బందులు పెడితే ఉపెక్షించకుండా అధికారులపై చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని,అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఫైనల్ చేయబోతుందని కావున ప్రభుత్వ ఆలోచనలకు అను గుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ గార్ల,బయ్యారం మండలాలలో రోడ్ల పనుల పరిస్థితులపై, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తి,వైద్య,విద్యుత్, పంచాయతీ పలు శాఖలలో జరిగే పలు అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై మంత్రికి వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో రెండు జిల్లాల అధికారులు,సొసైటీ చైర్మెన్ లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---

## శంకరపట్నంలో రైతు వేదిక, రుణమాఫీ చర్చపై మీడియా సమావేశం: కవ్వంపల్లి



**తెలంగాణ వీణ/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23:** మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీడియా సమావేశం.రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసింది ఇప్పటివరకు ఈ శంకరపట్నం మండలంలో 5040 మంది రైతులకు 36కోట్ల పై చిలుకు రైతు రుణమాఫీ జరిగింది ఇంకా మూడు వేల పై చిలుకు రైతులకు రుణమాఫీ జరుగలేదు అందులో 1050 మంది ఒక్క ఇండియన్ బ్యాంకులో కాలేదు రాష్ట్ర వ్యాప్తంగా ఇండియన్ బ్యాంకు లో సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ జరుగలేదు త్వరలోనే మిగిలిన రైతులకు రుణమాఫీ జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది కొంతమంది చాతకానీ నాయకులు రైతులకు అబద్దపు ప్రచారాలు చేస్తున్నారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి రుణమాఫీ చేయనివారికి మా ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదు మీ అబద్దపు మాటలకు అవినీతి చేష్టలకు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మారకుండా అబద్దపు మాటలతో పబ్బం గడుపుతున్నారు కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, మాల్లన్నసాగర్, ప్రాజెక్ట్ లకు నీరు నింపడం జరిగింది కానీ మాజీ మంత్రి హరీష్ కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు వచ్చాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇకనైనా ఈ అబద్దపు ప్రచారాలుమానుకోకపోతేప్రజలేబుద్ధి చెబుతారు అని హెచ్చరించారు.

---

## ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం

# చేయకుండా సత్వరమే పరిష్కరించాలి

### - కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశం

**తెలంగాణ వీణ/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23:** సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణిలో మొత్తం.267. వినతులు వచ్చాయి. నేడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.. రోజురోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున.. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన



జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకో వాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని.. అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయో లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2023 జూన్ నాటికి ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

---

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**తెలంగాణ వీణ/దామెరా, సెప్టెంబర్ 23:** అక్రమంగా 1.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని సోమవారం తరలిస్తుండగా పట్టుకున్నట్లు దామెర పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా దామెర ఎస్ఐ మాట్లాడుతూ.. మండల పరిధిలోని కోగిల్వాయి గ్రామం నుండి గోనెల సదానందం (40) తండ్రి పోసాలు, వంగపహాడ్ గ్రామానికి చెందిన అతడు మోటార్ సైకిల్ (హొండా యాక్టివా) పై అక్రమంగా తరలిస్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజల ఆకాంక్ష మేరకే ఎల్కతుర్తి అభివృద్ధికి కృషి

**- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**







**తెలంగాణ వీణ/హుస్నాబాద్:** హనుమకొండ పలు జిల్లాలను కలుపుతూ ముఖ ద్వారం గా ఉన్న ఎల్కతుర్తిని ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకే జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సుందరీ కరణ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర ప్రతిపాదిత ప్రాంతాలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రతిపాదిత జంక్షన్ నిర్మాణ స్థలంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రాంతం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని మంత్రి, ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ముఖద్వారంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఉందన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ తో పాటు అంబేద్కర్ చౌరస్తా, హనుమకొండ, కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట రోడ్లను కలుపుతూ ఉన్న ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బందులు లేకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా సౌలభ్యాలను, ఈ ప్రాంతంగా ఉండే వెళ్లే ప్రయాణికుల కోసం తన సూచనల మేరకు ఆహ్లాదకరమైన కూడలిగా తీర్చిదిద్దేందుకు కుడా బాధ్యతలు చేపడుతుందన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని హనుమకొండ ముఖ ద్వారం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని పేర్కొన్నారు. ఇందుకు అందరు సలహాలను, సూచనలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లయితే ఇక్కడ పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరచడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందని, ఉన్నతీకరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవోవెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

---

# ఆగి ఉన్న వ్యాన్ డ్రైవర్‌ని కొట్టి డబ్బులు తీసుకున్న దొంగలను పట్టుకున్న పోలీసులు

**తెలంగాణ వీణ/కోరుట్ల, సెప్టెంబర్ 23:** తేదీ:21.9.2024 శనివారం రోజున రాత్రి అందాద 11:40 గంటల సమయంలో ఆర్మూర్ వైపు నుండి ఒక మక్కలలోడుతో ఉన్న ఐచర్ వ్యాన్ డ్రైవర్ సుధాగోని గంగాధర్ గౌడ్ ఉప్పులూరు గ్రామానికి చెందిన వ్యక్తి తన మక్కల లోడ్ ను బండలింగాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఆపుకొని మూత్రవిసర్జన చేయు చుండగా ముగ్గురు వ్యక్తులు తన వద్దకు వచ్చి అగ్గిపెట్టె ఉన్నదా అన్న అంటూ నన్ను ఇద్దరు వ్యక్తులు గట్టిగా పట్టుకొని మరొక వ్యక్తి నన్ను కొట్టుచు తన వద్ద ఉన్న డీజిల్ కొరకు ఉంచబడిన డబ్బులు 5000 రూపాయలు మరియు రెడ్మీ కంపెనీకి చెందిన సెల్ ఫోన్ను లాక్కొని నన్ను కొట్టి ఎవరితోనైనా చెబితే చంపుతామని బెదిరించి ఒక బైక్ పై అక్కడ నుండి పారిపోయి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి మరియు పారిపో యిన దొంగల గురించి సీఐ మెట్పల్లి నిరంజన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎస్సై మల్లాపూర్ ఎస్సై అనిల్,కిరణ్ కుమార్ లని మూడు బృందాలుగా ఏర్పాటు చేసి పారిపోయిన దొంగల గురించి పంపగా వారు దొంగల గురించి తిరుగుతుండగా సోమవారం ఇబ్రహీంపట్నం ఎక్స్ రోడ్ వద్ద ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు ఉండగా మెట్ పల్లి సిఐ వారిని పట్టుకుని విచారించగా వారు వ్యాన్ డ్రైవర్లు కొట్టి ఫోన్, డబ్బులను బలవంతంగా తీసు కొని పారిపోయినామని తెలి పినారు వారి వివరములు 1. ఏనుగు వంశీ, మేడిపల్లి గ్రామం 2.బైండ్ల వేణు మతం వాడ మెట్ పల్లి 3. కైరా వెంకటేష్ అలియాస్ రవి గౌడ్ బండలింగాపూర్ గ్రామం అని తెలిపినారు వారి వద్ద ఉన్న డబ్బులను సెల్ ఫోన్ లను చూపించగా సిఐ వారిని అదుపులోనికి తీసుకొని వారు వచ్చిన బైకు తనిఖీ చేయగా వారి వద్ద గల పల్సర్ బైక్ కవర్లో ఒక గంజాయి ఉన్న ప్యాకెట్ అందాద 200 గ్రాముల దానిని స్వాధీన పరచుకొని పంచుల సమక్షంలో బైకు, డబ్బులను, సెల్ ఫోన్ ని గంజాయిని తీసుకొని నేరస్తులను ఆధీనంలోకి తీసుకొని వారిని సోమవారం తదుపరి చర్య నిమిత్తం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నాము నేరస్తులను 48 గంటలలో పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐ అనిల్,కిరణ్ కుమార్ లను మరియు పోలీస్ సిబ్బంది గంగారాం, చైతన్య లను మెట్ పల్లి డీ ఎస్ పి అభి నం దిచారు.మరియు ఇక నుండి ఎవరైనా రోడ్ల పైన వాహనాలను ఆపి ఎలాంటి చర్యలకు పాల్పడిన మరియు గంజాయి అమ్మిన కొన్న తాగిన మెట్ పల్లి సబ్ డివిజన్లో ఎవరైనా పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఇటువంటి వాటి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహ రిస్తారని మెట్ పల్లి.డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు తెలిపారు




---

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం


**- సాయం అందజేసిన జోగి కుల సంఘం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామానికి చెందిన దంపతులు జోగి సునిత జోగి నవీన్ వలస కూలీలు హైదరాబాద్ నగరంలో కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.జోగి సునిత నీలోఫర్ హాస్పిటల్ లో ఇద్దరు కవలలకు జన్మనిచ్చి మృతి చెందింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర జోగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి, జోగి కుల సంఘ సభ్యులు, గ్రూప్ ద్వారా నిరుపేద కుటుంబానికి 28,700/-ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఎమ్మెస్ నరహరి మాట్లాడుతూ కవల పిల్లలకు జన్మనిచ్చి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. పిల్లల ఆలనా పాలన కు తల్లి లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. జోగి కులస్తులు మొదటి నుండి అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్న వీరిని పట్టించుకునే వారే లేరని, స్థితిగతులపై అధ్యయనం చేసే ప్రభుత్వానికి నివేదిక అందించేవారు కూడా కరువు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జోగి కులస్తులకు ఏదైనా ఆపద వస్తే జోగి కుల సంఘం కుటుంబంగా భావించి ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇకముందు ప్రభుత్వ సాయం ఉంటే అభివృద్ధి చెందుతారని చెప్పారు. తల్లిని పోగొట్టుకున్న కవలలకు అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. వారికి ఎంతో కొంత తోచిన సహాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర జోగి కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఎం శ్రీహరి, జోగి రాజు, మల్లప్ప సదానందం జోగిబాలు చెన్నప్ప డాక్టర్ శ్రీనివాస్ కే శ్రీనివాస్ శ్రీధర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్తాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఆవుల రాజేష్

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :**ఖైరతాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన యాదవ సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కారం నకు అల్లాడి శరత్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైందవి విద్యాసంస్థల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ హాజరై యాదవఅధ్యాపక సంక్షేమ కోసం పాటుపడిన గురువులను సన్మానించడం జరిగింది. దానిలో భాగంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన రాజేష్ యాదవ్ పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై గత 15 సంవత్సరాల నుండి పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ, కుల బాంధవులను ఒక తాటిపైకి తీసుకు రావడానికి తనదైన శైలిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తనదైన పాత్ర పోషించాను తెలిపారు రాష్ట్రస్థాయి యాదవ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నందుకు స్నేహితులు కుటుంబసభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులుహర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బాబురావు, సుమలత, శ్రీకాంత్, సునీత, మేకల లలిత ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై దాడి.. ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..





**తెలంగాణ వీణ/ఓయూ:** నగరంలో ఆర్టీసీ డ్రైవర్ పై దాడులు జరుగుతున్న నేపథ్యంలో తాజాగా ఓయూ పీఎస్ పరిధి లో మరో ఘటన చోటుచేసుకుంది కుషాయిగూడ డిపో కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ పై ఇద్దరు దుండగులు తమకు దారి ఇవ్వలేదని ఆగ్రహంతో డ్రైవర్ పై ఇద్దరు కలిసి పిడిగుద్దులు గుద్దాడు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ కండక్టర్ దాడికి పాల్పడ్డ ఆటో ట్రాలి డ్రైవర్ జాన్ ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మరో వ్యక్తి జగదీష్ నీ కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ ఘర్షకుర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**తెలంగాణ వీణ/గంగాధర, సెప్టెంబర్ 23:** లయన్స్ క్లబ్ ఆఫ్ గర్శకుర్తి అధ్యక్షులు లయన్ మిట్టపెల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో దాసరి వైష్ణవి తండ్రి రమేశ్ కి జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా జి.ఎల్.టి.కో-ఆర్డినేటర్ లయన్ మిట్టపెల్లి ప్రవీణ్ కుమార్,జోనల్ చైర్ పర్సన్ లయన్ గుర్రం బాపురెడ్డి,ప్రధాన కార్యదర్శి లయన్ అన్నల్దాసు శ్రీనివాస్,కోశాధికారి లయన్ కముటం అనిల్, ఉపాధ్యక్షులు లయన్ కొలిపాక రమేశ్, ప్రోగ్రాం కన్వీనర్ లయన్ కొండవేని మల్లిఖార్జున్,లయన్ రేణి కుంటరమేశ్, లయన్ ద్యావణపెల్లి అరవిందస్వామిపాల్గొన్నారు.

# ఆర్ట్ అఫ్ లివింగ్ ఖమ్మం ఆధ్వర్యంలో వరద బాధితులకు వస్త్రాలు, బుక్స్ స్టేషనరీ పంపిణీ



**తెలంగాణ వీణ/ఖమ్మం, సెప్టెంబరు 23:** శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ స్ఫూర్తి తో "ది ఆర్ట్ అఫ్ లివింగ్ " ఖమ్మం ఆధ్వర్యంలో కాస్నా తండా , వాల్యా తండా వరదా బాధితులకు చీరలు , లుంగీలు , బుక్స్ మరియు స్టేషనరీ ఐటమ్స్ పంపిణి చేశారు. ది ఆర్ట్ అఫ్ లివింగ్ సీనియర్ టీచర్ వెంకట్ , కర్మా యోగ స్టేట్ కో ఆర్డినేటర్ బండి చైతన్య కిషోర్ మరియు ఆర్ట్ అఫ్ లివింగ్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# విద్వేష పూరిత పోస్టులపై నియంత్రణ అవసరం

**- సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి**

**తెలంగాణ వీణ/బయ్యారం, సెప్టెంబర్ 23:** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో మండల వాట్సప్ గ్రూపుల్లో అడ్మిన్ నిర్వహన చేస్థున్న వారికి ఎస్ఐ తిరుపతి అద్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ చేతిలో మొబైల్ ఉందని మనం ఇష్టం వచ్చిన రీతిలో వాట్సప్,ఫేస్ బుక్ ,ఇన్ స్టాగ్రామ్ (సోషల్ మీడియా)లలో ఆదారాలు లేని,నిరాధార ,రెచ్చ గొట్టే ,వ్యక్తి గత, కులమత,ప్రజాప్రతినిధుల పై పోస్టులు పెట్ట వద్దని తెలిపారు.ఎవరైనా విద్వేష పూరిత పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బయ్యారం మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.



# చిల్కానగర్ డివిజన్ లో రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో సిఆర్ఎంపి రోడ్డు పనుల శంకుస్థాపన





**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణ్ పూరి మెయిన్ రోడ్డు టర్నింగ్ పాయింట్ హెూటల్ నుండి టీచర్స్ కాలనీ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల పొడవు రూ. 2 కోట్ల 90 లక్షల వ్యయంతో సిఆర్ఎంపి సిసి రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపనలు చేశారు.అదేవిధంగా చిల్కానగర్ గవర్నమెంట్ స్కూల్ పక్కన పాండు వీధిలో అదేవిధంగా మసీద్ వీధిలో నూతన సీసీ రోడ్ల, ఉప్పల్ గౌడ సంఘం స్మశానవాటికలో కాంపౌండ్ వాల్, గేట్ మరియు బోరుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడు సంవత్సరాల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ,ప్రజల సౌకర్యార్థం దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్లో ప్రణాళికాబద్ధంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఇందిరానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో బ్లైండ్ కరవ్ కూడా రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు సౌకర్యార్థంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా ప్రజల అభ్యర్థన మేరకు పలు వీధుల్లో సీవరేజ్ లైన్లు మరియు సిసి రోడ్ల పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డివిజన్ ని ప్రణాళిక బద్ధంగా ముందు చూపుతో పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అభినందించారు.టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రోత్సాలంతో వారి సహకారంతో డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అభివృద్ధిలో వారి సహకారం నిధుల సేకరణలో వారు చిలుకానగర్ డివిజన్ పై ప్రత్యేక చొరవ చూపించి డివిజన్ కి పెద్ద పీఠం వేస్తున్నందుకు వారికి మరొక్కసారి కృతజ్ఞతలు ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్, ఏఇరాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విబి. నరసింహ, ఎదుల కొండల్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, కోకుండా జగన్, పల్లె రాజ్ కుమార్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, పిట్టల నరేష్, ఈరేలి రవీందర్ రెడ్డి, జల్లి మోహన్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, బాల్ రెడ్డి ,రామాంజనేయులు, పరమేష్, రమేష్ గౌడ్, బలరాం, యాదగిరి ,పోచయ్య, బాలేందర్ ఎండి షఫీ, ఎండి. హనీఫ్,ఎండి. గౌస్, నర్సింగ్ నేత,కుమార్, తిరుపతి, బొమ్మల శ్రీకాంత్, ప్రవీణ్, అబ్బో భాయ్, సుందర్, మహమ్మద్ ,బాబా, రాజు, మహిళ నాయకురాలు షేనాజ్, అనసూయ, కాలనీ మరియు గౌడ సంఘం అసోసియేషన్ సభ్యులు బజార్ జగన్, సూపర్ కృష్ణ,రంగ భాస్కర్ నవీన్ బింగి జగదీష్, పాండు, అల్తాఫ్, వికాస్, శివరామరాజు, రాజు యాదవ్, వివిధ పార్టీ నాయకులు దాసరి కృష్ణ, బురుగుల రమేష్, బాలచందర్, సింగ్ ఈ స్వామి యాదవ్, డాక్టర్ అశోక్, చోటే, బస్తీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో విజిఎల్ఎస్ హెల్త్ కేర్ రంగం సేవలు

### - పీఆర్జెనిక్స్ టెక్ సపోర్ట్ సహాయంతో కార్యకలాపాలు - ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ఐడి రిజిస్ట్రేషన్ - నేటి ఆరోగ్యరంగంలో ప్రతి ఒక్కరికి హెల్త్ ఐడి అవసరం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** నేటి ఆరోగ్యరంగంలో ప్రతి ఒక్కరికి హెల్త్ ఐడి అవసరం. వహ్నిజా గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీ డిజిటలైజేషన్ ఫర్ హెల్త్ కేర్ ప్రారంభోత్సవ కార్యక్రమం రామంతపూర్ లోని ఇందిరా ఇంపీరియా గ్రాండ్ లో అట్టహాసంగా జరిగింది. విజిఎల్ఎస్ హెల్త్ కేర్ రంగంలో డిజిటలైజేషన్ సర్వీసెస్ కల్పించడానికి పీఆర్జెనిక్స్ వారి టెక్ సపోర్ట్ సహాయంతో దక్షిణ భారతదేశంలోని తమ కార్యకలాపాలను మొదటిసారిగా తెలంగాణలో ప్రారంభించారు. ఆరోగ్య రంగంలో డిజిటల్ సర్వీసెస్ ప్రొవైడ్ చేసే ఎన్నో కంపెనీలు ఉన్న కేవలం వహ్నిజాల లోపల లైఫ్ సైన్సెస్ మాత్రమే గూగుల్ పే సర్వీస్ నుంచి మొదలుకొని ఎస్పిఓ సర్వీసెస్ హాస్పిటల్స్ క్లినిక్స్ మరియు ల్యాబ్స్ మేనేజ్మెంట్ ఇంటలిజెన్స్ సిస్టం మరియు హెల్త్ కేర్ రంగంలో ఉన్న వారందరికీ సోషల్ మీడియా సర్వీసెస్ వరకు అన్ని ఒకే చోట అందిస్తున్నారు. ఈ సర్వీసెస్ తో పాటు ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ఐడి రిజిస్ట్రేషన్ ని కూడా ముందుకు తీసుకెళ్తున్నారని కంపెనీ అధినేత డాక్టర్ ప్రియదర్శిని వింజమూరు ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ యదుకుల్ హైదరాబాద్ ఎయిమ్స్ డిప్యూటీ సూపరిండెంట్, ఏబీడియం నోడల్ ఆఫీసర్ ఆరోగ్య రంగంలో డిజిటలైజేషన్ ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికి హెల్త్ ఐడి ఉండడం ఎంత ఉత్తమమో జాతీయ ప్రభుత్వము తీసుకుంటున్న ఎబిడిఎమ్ చర్యల డిజిటల్ ఐడిలు ఉండడం వల్ల జరిగే లాభాల ప్రస్తావించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఐఐహెచ్పి ప్రెసిడెంట్ డాక్టర్ ఎంఎన్ రాజు నేటి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కాలంలో మార్పుతో పాటు మార్పుని అందుకోవడము తప్పనిసరని లేకపోతే కనుమరుగైపోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్జెనిక్స్ సీఈవో వినోద్ పాట, సోమ సుందర్ శర్మ, వహ్నిజా గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీ అధినేత డాక్టర్ ఐ. ప్రియదర్శిని ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ కుటుంబానికి వేల కోట్ల ఆస్తి ఎక్కడిది...?

### - ప్రజల ముందే తిన్నది కక్కిస్తాం: ప్రెస్ మీట్లో గజ్జెల కాంతం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కేసిఆర్ ముఖ్య మంత్రి అయిన తర్వాత వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివి. ఇంత డబ్బు.భూములు ఎలా వచ్చాయని ఉద్యోగ మేధావి ప్రజా సంఘాల నాయకుడు గజ్జెల శ్రీకాంత్ ద్వజ మెత్తారు.ముఖ్యమంత్రి కాక ముందు అయన బామ్మర్ది డొక్కు స్కూటర్ మీద తిరిగాడు. ఆయన అమెరికా నుండి రాగానే వేల కోట్లు ఎలా వచ్చాయని,ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సోమ వారం గాంధీ భవన్ లో అయన మీడియా తో మాట్లాడారు. కే టీ ఆర్, దేనికి పనికి రాని హరీష్ రావు కు వేల కోట్ల భూములు ఎక్కడినుండి వచ్చాయో తేల్చి చెప్పాలని.నేడు 5వందల కోట్ల తో ఉండర్ గ్రౌండ్ నుండి నిర్మించిన ఇల్లు ఎక్కడి నుండి వచ్చింది. దొంగ సొమ్ము మంచిదా అంటూ కే సీ ఆర్ కుటుంబం మొత్తం అవినీతి సొమ్ము బయటకు కక్కించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కే సీ ఆర్ నేడు వికలాంగుల నుండి అన్ని శాఖల వారిని బెదిరించి వందల కోట్లు వసూలు చేసినవ్ ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వచ్చాయి.జాగ్రత్త అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు, మల్లన్న సాగర్ ప్రాజెక్టు లమీద దోచుకున్న దెంత. దాచుకున్న దెంత. విచారణ జరుగుతుందన్నారు.హైదారాబాద్ చుట్టూ మొత్తం రెండు వేల ఎకరాలు ఎక్కడినుండి వచ్చిందన్నారు. నిజాయితీగా పని చేస్తున్న మా ముఖ్య మంత్రి పై లేని పోనివి మాట్లాడే హక్కు మీకు లేదని.రేవంత్ రెడ్డి పొద్దంతా కష్టపడి ప్రజల కోసం పని చేస్తున్నాడు.మీలాగా కమిషన్ ల కోసం పని చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ అదికార ప్రతినిధి సతీష్ మాదిగ మాట్లాడుతూ నేను దళిత బిడ్డగా అడుగుతున్న పది సంవత్సరాల క్రితం మీ అస్తులెంత,ఇప్పుడున్న అస్థులెంత తేల్చి చెప్పాలన్నారు. మీ బుద్ధి మోకాళ్లలో ఉంది. ఒక ముఖ్య మంత్రి ని పట్టుకొని సన్యాసి అంటావా,నీవు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. దళితులను సీ ఏం చేశావా,వారికి 3 ఎక రాలు ఇచ్చవా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎన్నిచ్చవ్, డబుల్ బెడ్ రూం లు ఎన్నిచ్చావ్ .నువ్వు ఇచ్చిన 5 గారెంటీలు ప్రజలకు తెలుసన్నారు.అవినీతి సొమ్ము ఎక్కడ దాచుకోవాలో తెలియక బినామీ పేర్ల పై దాచిన సంగతి తెలంగాణా ప్రజలందరికీ అర్థమైందన్నారు.మా సీ ఎం రేవంత్ రెడ్డి చెప్పిన హామీలన్నీ నెరవేర్చాడు, ఉచిత బస్సు. ఇందిరమ్మ ఇండ్లు,రెండు వందల కే గ్యాస్, తెల్ల రేషన్ కార్డుల తో పాటు డబుల్ బెడ్ రూం ల పనులు కొనసాగుతున్నాయి.రెండు లక్షల రుణ మాపి చేసిన ఘనత రేవంత్ రెడ్డి దే నన్నారు.అయన జడ్ పి టి సీ పదవికి ముందే కోటీశ్వరుడు.ఆయనది ఉన్నత కుటుంబం 18 గంటలు పని చేసే రేవంత్ ఖచ్చితంగా 20సంవత్సరాలు పరిపాలన చేస్తాడు హామీ ఇస్తున్నామన్నారు.

## మహేష్‌ను కలిసిన వివిధ జిల్లాల నాయకులు



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** టీపిసీసీ అధ్యక్షులుగా భాద్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గాంధీ భవన్ లో వివిధ జిల్లాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి శాలువాతో సన్మానించారు.నిజామాబాద్. కరీం నగర్.మెదక్ సిద్దిపేట జిల్లాల నుంచి అధిక సంఖ్యలో హాజరై పూల బొక్కె అందజేసి శాలువాతో సన్మానించారు.మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి గౌడ సంఘం అధ్యక్షులు బత్తుల రాజా గౌడ్.పోచగౌడ్ పటేల్.వెంకటేష్.కె రమేష్ స్పోక్స్ పర్సన్ అధికార ప్రతినిధి రామ్ చందర్ గౌడ్.సిద్దిపేట టీ పి సీ సీ ఎస్ సీ సెల్ అధ్యక్షులు సన్మన్ రాజ్. మాల మహానాడు అధ్యక్షులు అమృతయ్య. పోలిస్ రవీందర్.మల్లారెడ్డి.నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు గంగుల రాజేందర్. గుజ్జేటి నర్సయ్య.ఒడ్డే శ్రీను.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లు సతీష్ మాదిగ. తదితరులు మహేష్ గౌడ్ సన్మానంలో పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమగ్ర కుల ఘననకై 29న ఉద్యోగుల,మేధావుల సదస్సు



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** తెలంగాణా బి సీ ఎంప్లాయిస్ పెడ్రేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న ఉదయం పది గంటలకు బేగం పేట టూరిజం ప్లాజా హెూటల్ లో సమగ్ర కుల గణన సాధన కోసం ఉద్యోగులు.మేధావుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఛైర్మెన్ తుల్జా రాంసింగ్ తెలిపారు.తెలంగాణా బి సీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ పెడ్ రేషన్ కార్యాలయంలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వివిధ అంశాల పై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డా.అనిల్ జయ హింద్ హాజరవుతారని,తెలంగాణా రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి విద్యార్థి నాయకులు బి సి మేధావులు,హాజరు కావాలని వివరించారు. ఈ సదస్సు కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ప్రజా తెలంగాణా ఛైర్మెన్ మురళీ మనోహర్. వైస్ ఛైర్మన్ భద్రయ్య,క్యాషియర్ బింగి సత్యనారాయణ,సతీష్, వేణు యాదవ్,స్నేహ.శేఖర్ వినోద్, తది తరులు పాల్గొన్నారు.

## చెన్నై బతుకమ్మ సంబరాల వేడుకలకు మల్లికంటి వీరన్నకు ఆహ్వానం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** చెన్నై తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 2న శ్రీ కన్యకా పరమేశ్వరి మహిళా కళాశాల మైదానంలో జరగనున్న చెన్నై బతుకమ్మ సంబరాలకు బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న కు ఆహ్వానం అందించింది. తమిళనాడు చెన్నై తెలంగాణ సంఘం బతుకమ్మ సంబరాలకు తెలంగాణ సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు అంజయ్య, పరశురాములు, సిహెచ్ శ్రీనివాస్, ఎస్ కే షఫీ, సిహెచ్ నరసింహ, ఎన్ అశోక్, సి. అంజయ్య, సిహెచ్ గిరి, సిహెచ్ రామ్మూర్తి ,ఎన్ అశోక్, తమిళనాడు కుమ్మర సం ఘం ప్రధాన కార్యదర్శిమల్లికంటి రమేష్ అన్ని కుల సం ఘాల నాయకులు పాల్గొని వీరన్న కు ఆహ్వాన పత్రికను అందజేశారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
మంగళవారం 24 సెప్టెంబర్ 2024




శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైన పర్వత రామలింగేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి.
– తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:

## కళ్యాణం కమనీయం





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం వైభవంగా జరిగింది.వేదమంత్రాల తో అంగరంగ వైభవంగా తిలకించినవారికి కన్నుల పండుగ గా భక్త జనం ఆనంద పారవశ్యంలో మునిగి తేలుతున్న ఉన్న ఈ కార్యక్రమం జరిగింది


## మారుతి నగర్‌లోని ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలి

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి**



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ లోని ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని సోమవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి భారతమాత భజన మందిరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మొగులయ్య, బిక్షపతి ,లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే మర్రి మున్సిపాల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు.

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కలిసిన జిహెచ్ఎంసి బృందం...




**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిని జిహెచ్ఎంసి బృందం కలిశారు. లక్నోలో జిహెచ్ఎంసి బృందం అధ్యాయానికి వెళ్లారు. ఈ సందర్భంగా యోగి వన్ నేషన్ ప్రోడక్ట్, గో మాతి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ఏ విధంగా చేశారు బృందానికి సీఎం తెలిపారు.

# మదర్ డైరీ,విజయడైరీని ఈ ప్రజాప్రభుత్వం కాపాడుతుంది

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**ధి మదర్ డైయిరీ,విజయ్ డైయిరీ ని కాపాడుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు బోనస్ ఇస్తానని చెప్పి పది సంవత్సరాలుగా విజయడైయిరీ ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.రైతులకు సంబంధించిన డైయిరీలకు 100లకోట్ల బకాయిలు పడ్డాయన్నారు.విజయ,మదర్ డైయిరీలను నిర్వీర్యం చేసి తన స్వాంత కంపెనీలతో నకిలీ పాలతో ఆస్పత్రిలకు,హాస్టల్స్ కి పంపిణీ చేశారన్నారు.మదర్ డైయిరీ,విజయ డైయిరీ కాపాడుకుంటామని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాకు హామీ ఇవ్వటం జరిగిందన్నరూ.తెలంగాణ లో రైతులకు చెల్లించాల్సిన బోనస్ ఇస్తూ.రైతులకు పెద్దపీట వేస్తామన్నారు. టెండర్ల ధ్వార ఆస్పత్రిలకు,హాస్టల్స్, కు పాలను సరఫరా చేస్తామన్నారు,గత పదేళ్లలో డెయిరీల్లో బీఆర్ఎస్ నాయకులు పంది కొక్కుల్లా మెక్కారని,డెయిరీలపై జరిగిన అవినీతిపై విచారణ చెపిస్తామన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



---

## నేరేడ్మెట్ ఎస్ఎస్ గార్డెన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవమహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా... సోమవారం నేరేడ్మెట్ ఎస్ఎస్ గార్డెన్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి శాలువా కప్పి సత్కరించి, సర్టిఫికెట్ ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీఎన్ రామచంద్ర రావు , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేవైఎంరాష్ట్ర అధ్యక్షులు మహేందర్,, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మల్కాజ్గిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎన్ వెంకటేష్, బీజేవైఎం నాయకులు సంతోష్ గౌడ్, హ్రుకేష్, దినేష్, పవన్, రుత్విక్, సంతోష్ యాదవ్, సీనియర్ నాయకులు వీకే మహేష్ , వాసంశెట్టి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, ఓం ప్రకాష్, బాల్చందర్ గౌడ్, జ్యోతిర్మయి, జగదీష్ గౌడ్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నరేందర్ కుమార్



**తెలంగాణా వీణ/హైదారాబాద్:** గంగస్థాన్ ఫేస్ 2కు చెందిన ఏలేటి నరేందర్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించారు. రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి చురుకుగా పని చేసినందుకు ఇతనిని గుర్తించి డైరెక్టర్ పదవి అప్పజెప్పారు.విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేసిన నరేందర్ 2007 నుండి 2009 వరకు తెలంగాణా యూనివర్శిటీ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులుగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో చురుకుగా పని చేస్తూ తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నారు.చేశారు.15సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్ లో కూరగాయల హెూల్ సెల్ ట్రెడర్ గా న్యాయవాదిగా శిక్షణ పొందిన నరేందర్ కు డైరెక్టర్ పదవి రావడం తో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి. బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నమని అయన వివరించారు.

## యజ్ఞం లా బీజేపీ సభ్యత్వ నమోదు చేయాలి: బీజేపీ శ్రేణులకు సూచన..

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్..**

**తెలంగాణ వీణ/నాచారం:** ఉప్పల్ నియోజకవర్గం కన్వీనర్ బాలచందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు గోరిగే కృష్ణ నివాసంలో ఉప్పల్ చిలుకనగర్ రామంతపూర్ హబ్సిగూడా డివిజన్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డా ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి రాష్ట్ర మహిళామోర్చా అధ్యక్షురాలు డా శిల్పా రెడ్డి అలాగే నాలుగు డివిజన్ల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు. నాలుగు డివిజన్ పరిధిలోని అన్ని బూత్ లలో గడప గడప కు రెండు రోజుల పాటు ఒక యజ్ఞంలా వెళ్లాలని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రభారీ ప్రకాష్ రెడ్డి, సహ ప్రభారీ వేముల అశోక్, సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు ఉప్పల్ ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్,మరియు సభ్యత్వ నమోదు డివిజన్ సభ్యులు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరుసగా రోడ్డు ప్రమాదాలు.. భయభ్రాంతులకు గురవుతున్న వాహనదారులు..





**తెలంగాణ వీణ/నాచారం:** నాచారం పీఎస్ పరిధి లో రోడ్డు ప్రమాదం, ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు నాచారం హెచ్ఎంటి నగర్ వద్ద మద్యం మత్తులో ఉన్న వ్యాన్ డ్రైవర్ వేగంగా వచ్చి బైకును ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి..వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించారు. ఘటన స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. వ్యాన్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పండ్ల కోసం రోడ్డుపైకి వచ్చిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురికావడంతో వాహనదారులు పాదచారులు భయభ్రాంతులకు గురైయ్యారు.. ఈ నెలలో నాచారం హెచ్ ఎం టి కమాన్ వద్ద నీతూ అనే మహిళ లారీ ఢీ కొనడంతో అక్కడే ప్రాణాలు కోల్పోయింది..హబ్సిగూడ కూడలి వద్ద ఇద్దరు స్కూల్ విద్యార్థులు ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు..అసలు ట్రాఫిక్ పోలిసులు వరుస ప్రమాదాల పై దృష్టి పెట్టలేదా ఎందుకు ఇలా పదేపదే మరణాలు సంభవించాయి. మహిళలు,స్కూల్ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు..వారి కుటుంబాలు ఎంత ఆవేదనకు గురయ్యారు.. భారీ వాహనాలు నో ఎంట్రీ సమయాల్లో నగరంలోకి వస్తున్నాయి.. ట్రాఫిక్ పోలిసులు పట్టించుకోవడం లేదని రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులు,బీజేపీ నేతలు సంపత్, రవి నాయక్ , స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# భార్య ఫిర్యాదుపై స్పందించిన అశ్విన్!



చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత్ 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. రవిచంద్రన్ అశ్విన్ సెంచరీతోపాటు ఆరు వికెట్ల ప్రదర్శన చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. సొంత మైదానంలో ప్రేక్షకుల మధ్య అత్యుత్తమ ప్రదర్శన చేయడం ఆనందంగా ఉందన్న అశ్విన్‌కు తన భార్య ప్రీతి నుంచి మాత్రం కాస్త క్లిష్టమైన ప్రశ్నలు ఎదురయ్యాయి. వాటికి యాష్ ఇచ్చిన సమాధానాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ఇప్పుడది నెట్టింట వైరల్‌గా మారిపోయింది. డాటర్స్ డే రోజు ఏం ఇస్తావని పిల్లలు అడుగుతున్నారు? నేను వారికి అద్భుతమైన బహుమతిని ఇస్తున్నా. ఫైఫర్ ప్రదర్శన చేసిన బంతిని వారికి ఇస్తా. ఆ పక్కనే ఉన్న కుమార్తెల్లో ఒకరు 'వద్దు' అంటూ బదులివ్వడం గమనార్హం. సొంత మైదానంలో ఇటువంటి ప్రదర్శన చేయడం ఎలాగుంది? ఎలా స్పందించాలో అర్థం కావడంలేదు. తొలి రోజు చాలా త్వరగా బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. అసలు క్రీజ్‌లోకి వస్తానని అనుకోలేదు. సెంచరీ గురించి ఆలోచనే లేదు. ఇప్పుడు దానిని గుర్తు చేసుకుంటుంటే భలేగుంది. ప్రతిసారీ నాకు ఇక్కడ ప్రత్యేకంగా అనిపిస్తుంది. నన్ను ముందుకునడిపించే శక్తి ఏదో ఇక్కడ ఉందేమో.. నాకైతే తెలియదు కానీ, సొంత ప్రేక్షకుల మధ్య ఆడటం ఎప్పటికీ స్పెషలే. తొలి రోజు మాకు హాయ్ కూడా చెప్పలేదు. ఇప్పుడీ ప్రదర్శన నీ ఎనర్జీని మరింత పెంచిందనుకుంటున్నావా? తొలిరోజు నీ (ప్రీతి) వైపు కనీసం చూడలేదని కంప్లైట్ చేస్తున్నావు కదూ.. నేను అలా చేయకపోవడానికి కారణం ఉంది. నేను మ్యాచ్ ఆడుతున్నప్పుడు కుటుంబసభ్యులను పలకరించడం, చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. మ్యాచ్ మధ్యలో దాని గురించి అవగాహన ఉంది. అప్పుడప్పుడు పిల్లలు కూడా 'నువ్వు ఎందుకు హాయ్ చెప్పలేదు' అని నన్ను అడుగుతుంటారు. నేను ఇక్కడ డిఫెన్స్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మ్యాచ్ సమయంలో హాయ్ చెప్పలేను. మీరు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సీట్లలో కూర్చొని ఉంటారు. మ్యాచ్ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయి. అలాంటప్పుడు నేను ఆటపైనే దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# గవాస్కర్‌కు షాకిచ్చిన మహారాష్ట్ర.. కోట్లు విలువ చేసే స్థలం స్వాధీనం



భారత దిగ్గజ ఆటగాడు, తొలి వరల్డ్ కప్ హీరో సునీల్ గవాస్కర్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం పెద్ద షాక్ ఇచ్చింది. ముంబైలోని బాంద్రాలో కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాన్నిస్వాధీనం చేసుకుంది.అంతేకాదు ఆ ప్లాట్‌ను ముంబై రంజీ జట్టు కెప్టెన్ అజింక్యా రహానేకు అప్పగించాలని ఏక్‌నాథ్ షిండే సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సోమవారం మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అసలేం జరిగిందంటే..?టీమిండియా లెజెండ్ అయిన గవాస్కర్ పుట్టి పెరిగిందంతా ముంబైలోనే. తన సొగసైన ఆటతో దేశానికి, రాష్ట్రానికి పేరు తెచ్చిన అతడికి 1988లో అప్పటి ప్రభుత్వం బంద్రా ప్రాంతంలో 2,000 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించింది. ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసే భావి క్రికెటర్లకు శిక్షణ ఇవ్వడం కోసం ఆ స్థలాన్ని ఇస్తున్నట్టు కూడా చెప్పింది.కానీ, లిటిల్ మాస్టర్ మాత్రం ఇప్పటివరకూ అక్కడ ఎలాంటి నిర్మాణం చేపట్టలేదు. దాంతో, దాదాపు 36 ఏండ్లుగా ఆ స్థలం నిరూపయోగంగా పడి ఉంది. అందుకని ఆ ప్లాట్‌ను రహానేకు కట్టబెట్టాలని షిండే ప్రభుత్వం భావించింది. అక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఆ స్థలాన్ని రహానేకు లీజుకు ఇస్తున్నట్టు తెలిపింది.



# సిరీస్ మనదే.. ఆస్ట్రేలియాపై ఘనవిజయం !

**పుదుచ్చేరి :** రెండో యూత్ వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా అండర్-19 జట్టుపై 9 వికెట్ల తేడాతో ఇండియా అండర్-19 జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు తొలుత బ్యాటింగ్ చేయగా 49.3 ఓవర్లలో 176 పరుగులకు ఆలౌటైంది.అడిసన్ షెరిఫ్ 39, క్రిస్టియన్ హెువే 28, అలెక్స్ లీ యంగ్ 19, జాక్ కర్టన్ 17, లిన్‌కాన్ హెుబ్స్ 16, రిలే కింగ్సెల్ 15,ఒలివర్ పీక్ 15 పరుగులు చేయగా, మిగిలిన వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.ఇండియా బౌలర్లలో సమర్థ్ నాగరాజ్, మొహమద్ ఇనాన్, కిరన్ చోర్మలె రెండేసి వికెట్లు పడగొట్టారు. 177 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి భారత అండర్-19 జట్టు ఓపెనర్ సహిల్ పరాఖ్ సెంచరీ (109నాటౌట్)తో రాణించగా, వన్‌డౌన్‌లో వచ్చిన అభిగ్యాన్ కుండు హాఫ్ సెంచరీ (53 నాటౌట్)తో రాణించారు.దీంతో 22 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 177 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో విజయం సాధించారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. సెంచరీతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సహిల్ పరాఖ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక 26వ తేదీ నుంచి ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో వన్డే మ్యాచ్ ప్రారంభం కానుంది.

# బంగ్లాదేశ్ టీమ్ ఫీల్డ్ సెట్ చేసిన పంత్

క్రికెట్ క్రీడాభిమానులకు రిషబ్ పంత్ గురించి పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం... 2022లో కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కోలుకున్న వికెట్ కీపర్ రిషబ్ పంత్..దాదాపు 2 ఏళ్ల తరువాత బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌లో అడుగు పెట్టిన సంగతి అందరికీ తెలిసినదే. సుదీర్ఘ విరామం తరువాత రిషబ్ టెస్ట్‌ల్లోకి అడుగుపెట్టినా కూడా, అద్భుత సెంచరీతో అభిమానులను ఖుషీ చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 39 పరుగులు చేసి ఓకే అనిపించినా, రెండో ఇన్నింగ్స్‌లో దుమ్ము దులిపాడనే చెప్పుకోవాలి. తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి.. 13 ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో (109) అద్భుత ఇన్నింగ్స్ ఆడి ప్రత్యర్థులకు చెమటలు పుట్టించాడు. తన బ్యాటింగ్ సందర్భంగా బంగ్లాదేశ్ టీమ్ ఫీల్డ్ సెట్ చేసిన పంత్ అందరినీ ఆశ్చర్యపరిచాడు. అదంతా పక్కన పెట్టి, అసలు విషయంలోకి వెళితే.. "ఇద్దరు ఒకే ప్లేస్‌లో ఫీల్డింగ్ ఎందుకు చేస్తున్నారు? మిడ్ వికెట్‌లో ఎవరూ లేరు కదా? ఒకరు అక్కడ ఫీల్డింగ్ చేస్తే బావుంటుంది!" అని బంగ్లాదేశ్ ఫీల్డర్లకు రిషబ్ పంత్ సూచించగా పంత్ మాటలు విన్న బంగ్లా కెప్టెన్ షాంటో.. ఒక ఫీల్డర్‌ను మిడ్ వికెట్‌లో ఉంచడం జరిగింది. కాగా పంత్ మాట్లాడిన ఆయా మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అవ్వడంతో అవ్వగా.. ఆ వీడియో



నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే రిషబ్ పైన కొన్ని విమర్శలు వచ్చాయి. కాగా మ్యాచ్ అనంతరం బంగ్లాదేశ్ ఫీల్డింగ్ సెట్ చేయడానికి కారణం ఏంటో వివరణ ఇచ్చాడు పంత్. ఈ సందర్భంగా ఆయన క్లారిటీ ఇస్తూ... క్వాలిటీ క్రికెట్ కోసమే తాను ఫీల్డ్ అలా సెట్ చేశానని చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ క్రికెటర్ అజయ్ జడేజా మాటలు తనను ప్రభావితం చేశాయని, అందుకే అలా ఆలోచించానని అన్నాడు. "ఆఫ్ ద ఫీల్డ్‌లో నేను అజయ్ జడేజాతో ఎక్కువగా మాట్లాడుతూ ఉంటాను. ఆటలో ఇంకా క్వాలిటీ పెంచాలని నాతో అంటూ ఉంటాడు. ఎప్పుడైనా, ఎక్కడైనా క్వాలిటీ క్రికెట్ మాత్రమే ఆడాలని, మరేమీ ఆలోచించకూడదు అని చెబుతుంటాడు. బంగ్లాపై నేను బ్యాటింగ్ చేసేటప్పుడు మిడ్ వికెట్‌లో ఎవరూ లేరు. ఒకే ప్లేస్‌లో ఇద్దరు ఫీల్డింగ్ చేస్తున్నారు. అందుకే నేను ఒక ఫీల్డర్‌ను మిడ్ వికెట్‌వైపు వెళ్లమని చెప్పాను. అజయ్ జడేజా మాటలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. దాని వలన ఎవరికీ సమస్య రాలేదు అనుకుంటా!" అని రిషబ్ పంత్ చెప్పుకొచ్చాడు.

# ఇలా అవుటవుతానని ఊహించి ఉండడు!

అఫ్గనిస్తాన్- సౌతాఫ్రికా మధ్య మూడో వన్డే సందర్భంగా ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అఫ్గన్ బ్యాటర్ రహ్మత్ షా అవుటైన తీరు నెట్టింట వైరల్ అవుతోంది.కాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా అఫ్గనిస్తాన్.. సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడింది.



# ప్రపంచంలోనే బెస్ట్ ఫాస్ట్ బౌలర్.. మాకు కష్టమే: స్మిత్



టీమిండియా పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రాపై ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ప్రశంసలు కురిపించాడు. ప్రస్తుతం మూడు ఫార్మాట్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ అని కొనియాడాడు.బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం కష్టమని.. అయితే, అతడి పోటీ మాత్రం మజానిస్తుందని పేర్కొన్నాడు. కాగా బంగ్లాదేశ్‌తో తాజా టెస్టు సిరీస్ బుమ్రా అదరగొడుతున్న విషయం తెలిసిందే.చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్టులో బుమ్రా ఐదు వికెట్లు తీశాడు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్ల క్లబ్‌లో చేరాడు. అంతకు ముందు టీ20 ప్రపంచకప్-2024లో 15 వికెట్లు కూల్చిన ఈ రైటార్మ్ పేసర్.. టీమిండియా చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. తద్వారా ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కూడా గెలుచుకున్నాడు.**ప్రతిష్టాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ...** ఇక బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల అనంతరం.. బుమ్రా సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆడే అవకాశం ఉంది. అనంతరం భారత జట్టుతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. ఇరుజట్ల మధ్య ప్రతిష్టాత్మకమైన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో బుమ్రా భాగం కానున్నాడు. ఈ నేపథ్యంలో ఆసీస్ బ్యాటింగ్ స్టార్ స్టీవ్ స్మిత్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ బుమ్రా బౌలింగ్ నైపుణ్యాలను కొనియాడాడు.**ప్రపంచంలోనే నంబర్ వన్ ఫాస్ట్ బౌలర్...** "అతడొక అద్భుతమైన బౌలర్. కొత్త బంతి అయినా.. కాస్త పాతబడినా.. మొత్తంగా అలవాటుపడిన బంతికి అయినా.. అతడిని ఎదుర్కోవడం కష్టం. బుమ్రాకు అద్భుతమైన నైపుణ్యాలు ఉన్నాయి. అతడు గొప్ప బౌలర్. మూడు ఫార్మాట్లలోనూ ప్రస్తుతం ప్రపంచంలోనే నంబర్ వన్ ఫాస్ట్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. బుమ్రాను ఎదుర్కోవడం అంటే సవాలుతో కూడుకున్న పని" అని స్టీవ్ స్మిత్ పేర్కొన్నాడు.**బుమ్రా ఉంటే అంతే...** కాగా 2018-19, 2020-21లో ఆసీస్‌పై భారత్ గెలవడంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. 2018-19లో నాలుగు టెస్టుల్లో 21, 2020-21లో మూడు టెస్టుల్లో 11 వికెట్లు కూల్చాడు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లనున్న రోహిత్ సేన ఐదు టెస్టులు ఆడనుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ -2023-25 ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్ గెలవడం అత్యంత ముఖ్యం.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



# కన్నప్ప నుంచి మారెమ్మ పోస్టర్




మంచు ఫ్యామిలీ అభిమానులు ఎదురుచూస్తున్న సోమవారం రానే వచ్చింది. ఈ రోజు కన్నప్ప చిత్రం నుంచి మరో నూతన అప్డేట్ వచ్చింది. ఇప్పటికే గడిచిన రెండు నెలలుగా ప్రతి సోమవారం కన్నప్ప సినిమాలో నటించిన నటీనటులను రివీల్ చేస్తూ వాళ్ల పాత్రలను పరిచయం చేస్తు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే అక్షయ్ కుమార్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, టిక్కి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేశారు. తాజాగా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్న మరో సీనియర్ నటి ఐశ్వర్య ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. అంతేకాదు ఆమె నటించిన మారెమ్మ పాత్రను, చేసే పనిని రివీల్ చేశారు. అడవిని పీడించే ఆరాచకం.. మారెమ్మ.. కుతంత్రమే తన మంత్రం అంటూ ట్యాగ్ లైన్ తగిలించారు. ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా భయంకరంగా, క్రూరంగా ఉంది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మంచు విష్ణు కలల సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహా భారతం సీరియల్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా డిసెంబర్‌లో

# క్యూట్ అవికా స్టన్నింగ్ లుక్స్



బాలికా వధు సీరియల్ దేశవ్యాప్తంగా బాగా పాపులారిటీ సొంతం చేసుకుంది. తెలుగు లో చిన్నారి పెళ్లి కూతురు గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ సీరియల్ తో అవికా చిన్న పాప గా పరిచయం అయింది. ఆ సీరియల్ తో వచ్చిన గుర్తింపు కారణంగా టాలీవుడ్ లో ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాలోనే నటిగా మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. పైగా ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా వరుసగా ఆఫర్లు వచ్చాయి. హీరోయిన్ గా అవికా కి టాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కి పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. కొన్ని కారణాల వల్ల అవికా తక్కువ సమయంలోనే కనిపించకుండా పోయింది. అయితే కాస్త గ్యాప్ తర్వాత అవికా బౌన్స్ బ్యాక్ అయింది. బరువు పెరిగిన అవికా గ్యాప్ లో చాలా బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచింది. రీ ఎంట్రీ లో కుమ్మేస్తాను అనుకున్న అవికా కి నిరాశ మిగిలింది. ఎక్కువ సినిమా ల్లో నటించే అవకాశాలు రాలేదు. తెలుగు లో ఆఫర్లు ఎక్కువ రాకపోవడంతో ఇతర భాషల్లోనూ ప్రయత్నాలు చేసింది. ఇటీవల ఈమె బ్రదర్ సినిమాలో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా సైతం నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల చెప్పుకొచ్చింది.సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన అందమైన ఫోటోలను అవికా గోర్ షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు షేర్ చేసి మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు ఎక్కువ మందికి నచ్చవు. కానీ అవికా బ్లాక్ అండ్ వైట్ లో కనిపించినా వావ్ అనిపించేంత అందంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయి అందం కేవలం అవికా కే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అవికా అందాల ఫోటోలు చూసి వావ్ స్టన్నింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్ వల్ల ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఈ అమ్మడికి దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో ఎంత అందంగా అయితే కనిపించిందో ఇప్పుడు అదే అందంతో, క్యూట్ గా స్టన్నింగ్ లుక్ లో అవికా కనిపిస్తోంది. వయసు పెరిగినా ఇంకా రెండు పదుల వయసుకు చేరువ అయిందా అనే అనుమానం కలిగేంత అందం ఈ అమ్మడి సొంతం అనడంలో సందేహం లేదు



# రవితేజ వారసులు.. తండ్రి కంటే భిన్నంగా..



మాస్ మహారాజ్ రవితేజ వారసులు మోక్షద, మహాధన్ తండ్రి బాటలోనే సినిమా ఇండస్ట్రీలోనే వారి కెరియర్ బిల్డ్ చేసుకునే పనిలో ఉన్నారు. అయితే తండ్రిలా యాక్టర్స్ గా మాత్రం ప్రయత్నం చేయడం లేదని తెలుస్తోంది. రవితేజ కూతురు మోక్షద వయస్సు ఇప్పుడు 21 ఏళ్ళు. ఆమె సొంతంగా బ్యానర్ స్టార్ట్ చేసి నిర్మాతగా అడుగులు వేయాలని అనుకుంటుందంట. ఇప్పటికే సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ దగ్గర ప్రొడక్షన్ టెక్నిక్స్ గురించి తెలుసుకునే పనిలో మోక్షద ఉందని టాక్ వినిపిస్తోంది. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ తో కలిసి ముందుగా కొన్ని చిన్న సినిమాలు నిర్మించాలని ప్లాన్ చేసిందని ప్రచారం నడుస్తోంది. అందులో భాగంగా శ్రీవిష్ణుతో మోక్షద నిర్మాతగా మొదటి సినిమా చేస్తుందని సమాచారం.నిజానికి రవితేజ ముందుగా తన కూతురు నిర్మాతగా మారడానికి అభ్యంతరం వ్యక్తం చేసిన ఫైనల్ గా ఒకే చెప్పారని టాక్. మరో వైపు రవితేజ తనయుడు మహాధన్ ప్రస్తుతం 18 ఏళ్ళ వయస్సులో ఉన్నాడు. తండ్రి బాటలో హీరో అవుతాడని అందరూ భావించారు. గతంలో రాజా ది గ్రేట్ సినిమాలో చిన్నప్పటి రవితేజగా అతను అద్భుతమైన నటన తో మెప్పించాడు. అయితే మహాధన్ కి ఇప్పుడు ఫోకస్ డైరెక్షన్ మీద ఇంటరెస్ట్ ఉందని టాక్. ముఖ్యంగా సందీప్ రెడ్డి వంగా మేకింగ్ స్టైల్ అంటే మహాధన్ కి ఇష్టం అంట. అందుకే స్ట్రాంగ్ రిఫరెన్స్ తో సందీప్ రెడ్డి వంగా దగ్గర అసిస్టెంట్ గా జాయిన్ అయ్యాడనే మాట వినిపిస్తోంది. రెండు, మూడు సినిమాలకి వర్క్ చేసిన తర్వాత దర్శకుడిగా ఎంట్రీ ఇవ్వాలని మహాధన్ ప్లాన్ చేసుకుంటున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే కొందరు వారసులు మేకింగ్ మీదుగా అవగాహన తెచ్చుకున్న తరువాత నటులుగా మారుతున్నారు. బహుశా రవితేజ కొడుకు కూడా అలానే చేస్తున్నాడేమో. మొత్తానికి రవితేజ కొడుకు, కూతురు సినిమా ఇండస్ట్రీలోనే కెరియర్ బిల్డ్ చేసుకుంటున్నారు. ఇక రవితేజ కెరియర్ ఆరంభంలో అసిస్టెంట్ డైరెక్టర్స్ గా కొన్ని సినిమాలకి వర్క్ చేశాడు. తరువాత నటుడిగా మారి ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రస్తుతం స్టార్ హీరో రేంజ్ కి వచ్చాడు. ఇక రవితేజ కొడుకుని అతని ఫ్యాన్స్ హీరోగా చూడాలని అనుకుంటున్నారు. మరి ఫ్యాన్స్ కోరిక మేరకు అతను హీరోగా మారుతాడా లేదంటే దర్శకుడిగానే కెరియర్ కొనసాగిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. రవితేజకి గాయం కావడంతో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అలాగే మరో ప్రాజెక్టుపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written